GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జ్లు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 359 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 22-08-2024 | పేజీలు : 3

## మాలీవుడ్‌లో...

# మదన కామరాజులు

### అవకాశాల కోసం వచ్చేవారి పై లైంగిక దాడులు



- పోష్ చట్టం ఉన్నాప్రయోజనం సున్న
- జస్టిస్ హేమ కమిటీ నివేదిక

**టి మీడియా, ఆగస్టు 21, ఢిల్లీబ్యూరో :**
మలయాళ చిత్రపరిశ్రమ మాలీవుడ్‌లో మదనకామరాజులు చెలరేగిపోతున్నారు. సినిమా అవకాశాల కోసం వచ్చే మహిళలపై లైంగిక దాడులు అక్కడ సర్వసాధారణమైపోయాయి. ఇలాంటివి వాటికి సర్దుకుపోయి, రాజీపడితేనే మాలీవుడ్‌లో మహిళలకు మనుగడ సాధ్యం.. లేదంటే వాళ్ల సినిమా జీవితానికి ఇక ఎండ్ కార్డ్ పడిపోయినట్టే. సర్దుకుపోయేవారికి సెపరేట్ కోడ్ నేమ్స్, తిరగబడిన వారిపై అప్రకటిత నిషేధం ఖాయం. ఇవన్నీ మాలీవుడ్‌లో మదనకామరాజుల బాగోతంపై వెలుగు చూసిన జస్టిస్ హేమ కమిషన్ నివేదికలోని కీలక విషయాలు. మలయాళ చిత్ర పరిశ్రమను ఇప్పుడీ సంచలన నివేదిక వణికిస్తోంది. ఈ నివేదిక చదువుతూ పోతే సామాన్యులు తల్లడిల్లాల్సిందే. అనేక సంచలన విషయాలు అందులో ఉన్నాయి. మలయాళ చిత్రసీమలో మహిళలు తీవ్ర లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు ఈ కమిషన్ నివేదిక తేల్చింది. ఈ నివేదిక మలయాళ ఫిల్మ్ ఇండస్ట్రీ ఒక్కటే కాదు.. భారత ఫిల్మ్ ఇండస్ట్రీలోనే హాట్ టాపిక్‌గా మారింది.మలయాళ సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ దుమారం నేపథ్యంలో నటీమణులతో పాటు ఇతర మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించి నిజానిజాలను నిగ్గుతేల్చేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ కమిటీ ఏర్పాటయ్యింది. ఈ కమిషన్ కేరళ





సీఎం పినరయి విజయన్‌కు ఎప్పుడో నివేదిక సమర్పించగా.. ఇప్పుడు ఇందులోని అంశాలు వెలుగుచూశాయి. నివేదికలోని అంశాలు మలయాళ చిత్రపరిశ్రమను షేక్ చేస్తోంది. 295 పేజీల సుదీర్ఘ నివేదికలో జస్టిస్ హేమ కమిటీ అనేక విషయాలు ప్రస్తావించింది. మహిళలపై లైంగిక వేధింపులు, శ్రమదోపిడి, అసభ్య ప్రవర్తన వంటివి మల్లువుడ్‌లో సాధారణమయ్యాయని ఈ కమిటీ స్పష్టం చేసింది. రేప్ బెదిరింపులు, సెక్సీ కామెంట్స్ సహా మహిళలపై ఏకంగా 17 రకాలుగా వేధింపులు జరుగుతున్నట్లు ఆ నివేదిక వెల్లడించింది. క్రిమినల్ గ్యాంగ్స్ కనుసన్నల్లో మలయాళ చిత్రపరిశ్రమ నడుస్తోందని తన సుదీర్ఘ నివేదికలో

మిగతా 4లో..

## నేరం చేయాలంటే...

# భయపడాల్సిందే

- ప్రజల భద్రతకు భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పని
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**టీ మీడియా,ఆగస్ట్ 21,అమరావతి:**
రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే%ౠ%అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని%ౠ%. పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హెూం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**46 శాతం పెరిగిన నేరాలు**

సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

**కాలం చెల్లిన వాహనాలు**

పోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ

మిగతా 3లో..

## రియాక్టర్ పేలి ఆరుగురు దుర్మరణం



### 14 మందికి తీవ్ర గాయాలు

**టీ మీడియా,ఆగస్ట్ 21, అనకాపల్లి :**
జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీలో రియాక్టర్ పేలి భారీ అగ్నిప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలిన ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు కార్మికులు మృతిచెందారు.. 14 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. బాధితులను హుటాహుటిన అనకాపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఎసెన్సియా కంపెనీలో ఉద్యోగులు, కార్మికులంతా రోజువారిగానే పని చేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా రియాక్టర్ పేలింది. దీంతో దాదాపు 18 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఆరుగురు కార్మికులు మృతిచెందారు. మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయియాయి..ఎసెన్షియా కంపెనీలో మధ్యాహ్నం సమయంలో రియాక్టర్ పేలి భారీగా మంటలు ఎగసిపడ్డాయి. పెద్ద శబ్దాలతో పేలుడు జరగడంతో కొంతమంది బయటకు వచ్చారని, లేకుంటే మరింత ఘోరం జరిగేదని కార్మికులు చెప్తున్నారు. ప్రమాదంతో ఫార్మా కంపెనీ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.. ఎన్డీఆర్ఎఫ్ బందం రంగంలోకి దిగింది.. గాయపడిన వారిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

ఫార్మా కంపెనీలో ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.. గాయపడిన వారికి అత్యాధునిక వైద్యం అందించాలని సూచించారు. ఫార్మా కంపెనీలో ప్రమాదంపై హెూంమంత్రి అనిత ఆరా తీశారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

## సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ

# దేశ వ్యాప్త బంద్

- ఉత్తరాదిలో కొన్ని చోట్ల ఘర్షణలు
- మరికొన్ని ప్రాంతాలలో అరెస్టులు



**టీ మీడియా, ఆగస్టు 21,న్యూ ఢిల్లీ :** ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఇవాళ బంద్ కొనసాగుతోంది. అయితే ఈ బంద్ ప్రభావం కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో కనిపించగా, మిగిలిన ప్రాంతాలలో జనజీవనం యదావిధిగా కొనసాగుతున్నది.. ఇక బంద్ సందర్భంగా పలుచోట్ల ఆందోళనకారులు రైళ్ల రాకపోకలను సైతం అడ్డుకున్నారు. జాతీయ రహదారులపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఫలితంగా తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తీర్పుఇచ్చింది సుప్రీం కోర్టు. కాలేజీలు, ఇతర విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అత్యున్నత న్యాయం స్పష్టం చేసింది.దీన్ని నిరసిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి నాయకులు ఇవాళ భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై రాష్ట్రాలు ముందుకు వెళ్లకూడదంటూ డిమాండ్ చేస్తోన్నారు. రిజర్వేషన్లల్లో ఇప్పుడు ఉన్న కోటాను యథాతథంగా కొనసాగించాలన్నారు. ఇందులో ఎలాంటి మార్పులూ చేయకూడదని మాల సామాజిక వర్గానికి చెందిన శ్రేణులు పట్టుబట్టారు.



# రీజినల్ రింగ్ రోడ్డు రోజువారీ పరిశీలన

- దక్షిణ భాగంలో భూసేకరణ వేగం పెంచండిలి
- రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకత
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగానే అలైన్‌మెంట్
- ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా,అగస్ట్ 21,హైద్రాబాద్ బ్యూరో :**
తెలంగాణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన

# నక్సల్స్ ఘాతుకం

- మహిళ దారుణహత్య
- మృతదేహం వద్ద మావోయిస్టులు లేఖ



**టి మీడియా, ఆగస్టు 21, చర్ల :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. మావోయిస్ట్ లు ఘాతుకానికి పాల్పడ్డారు.. ఇన్ఫార్మర్ నేపంతో మహిళను దారుణంగా హత్య చేశారు.చర్ల మండలంలోని చెన్నాపురం అడవి ప్రాంతంలో ఉదయం ఈ ఘటన జరిగినట్లు సమాచారం.. మావోయిస్టులు రాధను హత్య చేశారు. ఈసందర్భంగా ఆమె మృతదేహం వద్ద మావోయిస్టులు ఓ లేఖను వదిలివెళ్లారు. ఆ లేఖ పూర్తి పాఠం ఇలా ఉంది

### ప్రియమైన ప్రజలారా!

మన పార్టీ, విప్లవోద్యమ చరిత్రలో శత్రువు పార్టీ నాయకత్వాన్ని ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని కోవర్టు కుట్రల ద్వారా నిర్మూలించాలని గతంలో అనేక ప్రయత్నాలు చేసాడు. పార్టీ శ్రేణులను, ప్రజలను చైతన్యపర్చడం, అప్రమత్తం చేయడం ద్వారా శత్రువు లక్ష్యాన్ని అనేక సందర్భాలలో విఫలం చేసాం. గత కొంత కాలంగా తెలంగాణ, ఏపీ, చత్తీస్ ఘడ్ పోలీసు ఇంటలిజెన్సీ ఉన్నతాధికారుల నేతృత్వంలో పార్టీలో రాజకీయంగా బలహీనపడిన కొందరిని కోవర్టులుగా ఆర్గనైజ్ చేసి పార్టీకి భారీ నష్టాన్ని కలుగజేయాలని పథకరచన చేసారు. పార్టీ పరిశీలన, అప్రమత్తత ద్వారా ఈ కుట్రను పసిగట్టి భగ్నం చేసింది. ఈ కోవర్టు కుట్రలో భాగస్వాములైన విప్లవ ద్రోహులను విచారించి పార్టీ, ప్రజల ఆమోదంతో వారికి తగిన శిక్షలు విధించడం జరిగింది. అందులో భాగమై విప్లవద్రోహిగా మారిన నీలో(బంటి రాధ)ను కూడా విచారించగా మొత్తం శత్రువు కుట్రను, ఇందులో తన పాత్రను అంగీకరించింది. రాధ హైద్రాబాద్ లోని బాలాజీనగర్, అంబేడ్కర్ నగర్ (న్యూ ఇందిరానగర్ కు చెందిన బంటి బాలయ్య, బాలమ్మల కుమార్తె. ఆమె ఇంటర్ వరకు చదువుకొని, డీ.ఎమ్.ఎల్.టి పూర్తిచేసి 2018లో విప్లవ రాజకీయాలను విశ్వసించి స్వచ్ఛందంగా విప్లవోద్యమంలో చేరింది. గడిచిన 6 సంవత్సరాల కాలం ఏ.ఓ. బీలోనే తన విప్లవ కార్యాచరణను కొనసాగించింది. పార్టీ సభ్యురాలిగా, జోన్ మిలటరీ ఇన్స్ట్రక్టర్గా, నాయకత్వ రక్షణాదళం కమాండర్ గా బాధ్యతలు నిర్వర్తించింది. ఈ ఎదుగుదలతో పాటు మొదటి నుండి కొన్ని బలహీనతల్ని కూడా కలిగి ఉన్నది. పెళ్ళి, స్త్రీ-పురుష సంబంధాల విషయంలో పార్టీ పద్ధతులకు లోబడకుండా వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తూ వచ్చింది. క్రమంగా నిజాయితీగా ఉండకపోవడం, పార్టీని కొన్ని విషయాలలో పక్కదారి పట్టించడం చేస్తూ వచ్చింది. దానితో పార్టీ గత 3 నెలల క్రితం తనను కమాండర్ బాధ్యతల నుండి సస్పెండ్ చేసింది. ఆమె విప్లవాన్ని ఇష్టపడింది, కోరుకున్నది కానీ అందుకనుగుణంగా తననితాను తీర్చిమలుచుకోవడంలో విఫలమైన ఫలితంగానే చివరకు తన తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేయలేక ఆమె విప్లవ జీవితం రాజకీయ పథనానికి దారి తీసింది.నీలో ఉద్యమంలో చేరిన తర్వాత మొదట ఆమెను పార్టీ నుండి బయటికి తీసుకురావడానికి కుటుంబ సభ్యులపై పోలీసులుతీవ్రమైన ఒత్తిడి చేసారు. ఈ క్రమంలో రాధ తమ్ముడు సూర్యంకు ఉద్యోగం, డబ్బులు, విలాసవంతమైన జీవితం ఆశలు చూపగా

పోలీసులకు లొంగిపోయి వారికి పూర్తిగా సహకరించడానికి సిద్ధపడి ఏజెంటుగా మారాడు. అప్పటి నుండి రహస్యంగా పోలీసుఇంటలిజెన్సీ విభాగంలో పనిచేస్తూ వారి ప్రోద్భలంతో తనతోపాటు నిరుద్యోగ, లంపెన్ యువతను కొందరిని ఆర్గనైజ్ చేయడం.ప్రారంభించాడు. అందులో ప్రీతి, రాజు, సురేష్, రాజులతో కలిపి ఒక టీం ఏర్పడింది. ఇలా ఏర్పర్చిన మరికొన్ని టీమ్లతో పార్టీసానుభూతిపరుల, విప్లవాభిమానుల, ప్రజాసంఘాల కార్యకర్తల కదలికలపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ దాడులు చేస్తున్నారు. అందుకు పోలీసులు వీరికి పెద్దమొత్తంలో డబ్బుల్ని ఇస్తూ ప్రోత్సహిస్తూ వస్తున్నారు. కొద్ది నెలల క్రితం రాధ ఫోన్ నెంబర్ను దొరికించిన పోలీసులు మొదట గతంలో తన సన్నిహిత స్నేహితురాలైన మమత ద్వారా ఫోన్ చేయించి, ఆమెను బలహీనపర్చి ఉద్యమం నుండి బయటకు తీసుకురావాలని ప్రయత్నించారు. అందుకు ఆమె అంగీకరించకపోవడంతో తర్వాత కుటుంబ సభ్యులను చంపుతామనీ, జైళ్ళో పెడతామని బెదిరించి లొంగదీసుకున్నారు. తర్వాత రాధ తమ్ముడు సూర్యం ద్వారా ఆమెకు ఫోన్ చేయించారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, ఘర్షణలు, తల్లి అనారోగ్యం, తన నిరుద్యోగ సమస్యలు ముందు పెట్టి ఉద్యమం నుండి బయటకు రావడంగాని లేక పార్టీలోనే ఉంటూ తాను కోరిన పార్టీ సమాచారాన్ని ఇవ్వడం ద్వారా పై సమస్యలు పరిష్కారమవుతాయని ఆమెతో మాట్లాడాడు. అందుకు ఆమె సిద్ధపడి అప్పటి నుండి తెలంగాణ, చత్తీస్గడ్ పోలీసు ఇంటలిజెన్సీ అధికారుల సంబంధంలో ఉంటూ వారు కోరిన విధంగా నాయకత్వపు, పార్టీ కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తూ వచ్చింది.



## శ్రీవారి మెట్ల వ్యాపారుల సమస్య

- సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**టి మీడియా, ఆగస్టు 21,తిరుపతి సిటీ :** తిరుపతి సమీపంలోని శ్రీవారి మెట్టు వ్యాపార సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీవారి మెట్టు చెరువు వ్యాపారులు సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనం ఎదుట జరిగిన నిరసనను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు మురళి మాట్లాడుతూ శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులపై కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. అనుపురి మార్గంలో చిరుత పులి దాడి చేస్తే, శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని టిటిడిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, శ్రీవారి మెట్టు చిరు వ్యాపారంలపై రాజకీయాలు పక్కనపెట్టి అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆచరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు ఆర్ లక్ష్మి, వేణుగోపాల్, వ్యాపార సంఘం నాయకులు చిట్టిబాబు రెడ్డి ప్రకాష్ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ భారీ నిరసన





**టీ మీడియా,ఆగస్ట్ 21,గోదావరిఖని :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపుమేరకు భారత్ బంద్ లో భాగంగా జాతీయ మాల మహానాడు గోదావరిఖని చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఏర్పాటును నిరసిస్తూ బుధవారం చౌరస్తా లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మాలే మధు మాట్లాడుతూ... ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించి దళితులను బలహీనపరుస్తున్నారని అన్నారు పేరుతో దళితులను అన్యాయం చేస్తున్నారన్నారు ముఖ్య సలహాదారులు ఎరుకల లక్ష్మణరావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని అన్నారు దళితులను గ్రూపులుగా వర్గీకరించి వారి ఐక్యతను బలహీనపరిచి రాజ్యాధికారానికి దూరంగా ఉంచుతున్నామన్నారు సామాజిక న్యాయానికి రాజ్యాంగానికి విరుద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్టల వెంకటేష్ కార్పొరేషన్ అధ్యక్షులు మాలే మధు, ప్రధాన కార్యదర్శి నంది నాగేశ్వరరావు,ఎరుకల లింగమూర్తి,నూకాల మండయ్య,దాసరి రామస్వామి,దాసరి రమేష్, దాసరి కృష్ణయ్య,దిగుట్ల మల్లయ్య,మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎరుకల రాజకిషోర్, దీపక్, సుధీర్, ఎరుకల నాగరాజు, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో 34 లక్షల పాస్ పుస్తకాలు

- రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో తొలి విడత

**టి మీడియా, ఆగస్టు 21, అమరావతి బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు మొదటి వారంలో ప్రారంభించనున్న రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ చిహ్నంతో భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందు కోసం 34 లక్షల పాస్ పుస్తకాలు అవసరమవుతాయని ప్రభుత్వం ఇండెంట్ పెట్టినట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వం జగన్ బొమ్మతో పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో విస్తీర్ణం, భూ యజమాని పేర్లతోపాటు పలు అంశాల్లో తప్పులు నమోదైనట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. దీంతో పట్టాదారు పాస్ పుస్తకాల్లో దొర్లిన తప్పులకు సంబంధించి సిసిఎల్ఎ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తూ తప్పులు ఎక్కడ దొర్లారు అనే అంశాన్ని రెవెన్యూ సిబ్బంది నిశితంగా పరిశీలించే పనిలో నిమగమయ్యారు. ముఖ్యంగా అసైన్డ్, దేవాదాయ భూములు, భూ ఆక్రమణలు, రికార్డుల ట్యాంపరింగ్, వెబ్ల్యాండ్లో భూ యజమానుల పేర్ల మార్పు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు ప్రజల నుంచి భారీగా రావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. రెవెన్యూ సిబ్బంది తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్ది కొత్త పాస్ పుస్తకాలను మంజూరు చేయకపోతే భవిష్యత్తులో భూ సమస్య ఇంకా తీవ్రమవుతుంది. వెబ్ల్యాండ్లో భూ యజమానుల పేర్లు తప్పుగా నమోదు చేయడం, విస్తీర్ణంలో తేడాలు



పరిష్కరించలేదనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. ఈ నేపథ్యంలోనే తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను రద్దు చేస్తామని కూటమి ప్రకటించింది. అందుకు అనుగుణంగా నూతనంగా ఆయా పాస్ పుస్తకాలను రద్దు చేసి వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ముద్రతో ఉన్న వాటిని పంపిణీ చేస్తామని ప్రకటించింది. గతంలో జగన్ బొమ్మతో పంపిణీ చేసిన పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులు భూ యజమానుల నుంచి వెనక్కి తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వైసిపి ప్రభుత్వం 22(ఎ) నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములు, అసైన్డ్ భూములు, ఇనామ్, షరతుల గల పట్టా భూములకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రాంతాల్లో మినహాయించినట్లు ప్రజా దర్బార్లో పెద్దయెత్తున ఫిర్యాదులు అందుతున్నాయి.



## తహశీల్దార్,ఎస్సై లను కలిసినా టీడీపీ నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 21, మహానంది:** మహానంది మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమాదేవిని, ఎస్సై రామ్మోహన్ రెడ్డిని గాజులపల్లె గ్రామ టీడీపీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, మసీదుపురం గ్రామ టీడీపీ నాయకులు, నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం తహసిల్దార్, ఎస్ఐలను శాలువా, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు గ్రామాల్లోని పలు విషయాలపై చర్చించారు.


## గుండెపోటుతో ఏఎస్సై మృతి



**టీ మీడియా,ఆగస్ట్ 21, నిజామాబాద్ :** నగరంలోని 1వ టౌన్ ఏఎస్ఐ దత్తాద్రి (56)ఇంట్లో వ్యాయామం చేస్తుండగా గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం నిజామాబాద్ నగరంలోని గాయత్రీ నగర్ లో నివాసం ఉంటున్న ఏఎస్ఐ దినచర్యలో భాగంగా ఉదయం 6 గంటల ప్రాంతంలో వ్యాయామం చేస్తు న్నారు. ఈ క్రమంలో హఠాత్తుగా గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు.అంతకు ముందు బోధన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించాడు. పదోన్నతి లో భాగంగా 2 సంవత్సరాలుగా నిజామాబాద్ ఒకటవ టౌన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తు న్నాడు. ఏఎస్ఐ మృతి విషయం తెలుసు కున్న తోటి పోలీస్ సిబ్బంది షాక్ కు గురయ్యారు.

## వారంలో రోజుల్లో కొత్త పార్టీ

- కలిసి వచ్చే వారితో పొత్తు
- మాజీ సీఎం చంపై సోరెన్



**టీ మీడియా,అగస్ట్ 21, రాంచీ:** వారం రోజుల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్ తెలిపారు. అలాగే కలిసి వచ్చే వారితో పొత్తు పెట్టుకుంటానని చెప్పారు. ఉన్నట్టుండి ఢిల్లీకి వెళ్లిన ఆయన బీజేపీలో చేరుతారంటూ ఊహాగానాలు వచ్చాయి. అయితే తన భవిష్యత్తు రాజకీయ ప్రణాళిక గురించి చంపై సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 'మూడు అవకాశాల గురించి నేను ప్రస్తావించా. పదవీ విరమణ, కొత్త పార్టీ లేదా వేరే పార్టీలో చేరిక. నేను పదవీ విరమణ చేయను. కొత్త పార్టీని బలోపేతం చేస్తా. మంచి స్నేహితుడిని కలిస్తే వారితో కలిసి ముందుకు సాగుతా' అని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త పార్టీని స్థాపించడానికి ఎక్కువ సమయం లేదన్న మీడియా ప్రశ్నకు చంపై సోరెన్ సమాధానం ఇచ్చారు. అది మీ సమస్య కాదని అన్నారు. 'ఒక రోజులో 30,000 నుంచి 40,000 మంది కార్యకర్తలు చేరుకోగలరు. కొత్త (రాజకీయ) పార్టీని ఏర్పాటు చేయడంలో నాకు ఏ సమస్య ఉంటుంది. వారంలోగా పార్టీని ఏర్పాటు చేస్తా' అని అన్నారు.మరోవైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువ భాగం అంకితం చేసిన జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) లో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నానని చంపై సోరెన్ ఆరోపించారు. సీఎంగా తన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తనకు చెప్పకుండా రద్దు చేయడం చాలా అంసతృప్తిని కలిగించిందని చెప్పారు. తనకు అధికారంపై అత్యాశ లేదని, అందుకే ఆత్మగౌరవం దెబ్బతినే వరకు మౌనంగా ఉన్నానని అన్నారు. అయితే చాలా అవమానాల తరువాత ప్రత్యామ్నాయ మార్గం కోసం వెతకవలసి వచ్చిందని తెలిపారు. 'ఈ రోజు నుంచి నా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది' అని అన్నారు.

# వణికిస్తోన్న అతిసార

- 4 రోజుల్లో ముగ్గురు మృతి



**టి మీడియా, ఆగస్టు 21, రొళ్ల (శ్రీసత్యసాయి) :** శ్రీసత్యసాయి జిల్లాను అతిసార వ్యాధి వణికిస్తోంది%ా% 4 రోజుల్లో ఒకే గ్రామంలోని ముగ్గురు అతిసార బారినపడి మృతి చెందడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలం ఎం.రాయపురం గ్రామంలో అతిసారం విజృంభిస్తుంది. నాలుగు రోజుల వ్యవధిలోనే గ్రామానికి చెందిన రత్నాచారి, పార్వతమ్మ, హనుమంత రాయప్పలు మఅతి చెందారు. గత శనివారం నుంచి గ్రామంలో పలువురు విరేచనాలు, వాంతులు చేసుకుంటూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. దీంతో డీఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుని, చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పాఠశాలల్లోనూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక అతిసారంతో శనివారం నుంచి బెంగుళూరు విక్టోరియా ఆసుపత్రిలో చికిత్స పొందిన రత్నాచారి (65), పార్వతమ్మ (54)లు సోమవారం రాత్రి చనిపోయారు. శిరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హనుమంత రాయప్ప (75) అనే వృద్ధుడు మంగళవారం మృతి చెందాడు. ఇలా ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోవడం భయందోళనలకు కారణమవుతోంది. గత వారంలో నియోజకవర్గంలోని కొంకలు గ్రామంలో అతిసారం లక్షణాలతో మరణాలు మరవకముందే, తిరిగి రాయపురంలో అతిసారం ప్రబలడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ గ్రామంలో పర్యటించి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. దీనిలో భాగంగా నీటి బోరు వద్ద పైప్ లైన్ లీకేజీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు.

## అస్తవ్యస్తంగా ఉన్న నూతన రోడ్ల నిర్మాణాన్ని సరిచేయండి

- గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించండి-సిపిఐ



**టీ మీడియా, ఆగస్టు 21, మహానంది:** మహానంది మండలం అబ్బిపురం గ్రామం గిరిజన కాలనీలలో అస్తవ్యస్తంగా ఉన్న నూతన రోడ్ల నిర్మాణాన్ని సరి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు,సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు బుధవారం పేర్కొన్నారు. అనంతరం గిరిజన కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు తూతూ మంత్రంలా మట్టి రోడ్డు వేయడం జరిగిందని, వర్షాకాలంలో రోడ్డుమీద నడిచే గిరిజన ప్రజలు, చిన్న పిల్లలు కిందపడి దెబ్బలు తగిలే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అధికారులు వాటిని సరిచేసి, బుల్డోజర్తో రోడ్డును సాఫీగా చేయించాలని పేర్కొన్నారు. 42 కుటుంబాల గిరిజన ప్రజలతో గిరిజన కాలనీ ఏర్పడి, 15 సంవత్సరాలు కావస్తున్న, ఇండ్ల నిర్మాణం గానీ, రోడ్డు నిర్మాణం, వీధిలైట్లు, వీధి కాలువలు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులు కల్పించడంలో మండల అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, గత నెలలో సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. అబ్బిపురం గ్రామ గిరిజనులను ఐటీడిఏ లో చేర్పించి, వారి ద్వారా ఆ గ్రామంలో అభివృద్ధి చేసేందుకు అధికారులు ఎందుకు వైఫల్యం చెందుతున్నాతో, అర్థం కావడం లేదని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్, గిరిజన కాలనీ సందర్శించి వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు, 26వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్పై లాఠీచార్జ్



**టీ మీడియా,అగస్ట్ 21, పాట్నా:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ బుధవారం భారత్ బంద్కు రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసన చేపట్టారు. అయితే ఆందోళనకారులను చెదరగొట్టే క్రమంలో ఒక పోలీస్ పొరపాటున జిల్లా డిప్యూటీ కలెక్టర్పై లాఠీచార్జ్ చేశాడు.ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఆందోళనకారులు భారత్ బంద్ పాటించేందుకు ప్రయత్నించారు. పోలీస్ బారికేడ్లను దాటుకుని పాట్నాలోని డాక్ బంగ్లా వద్దకు చేరుకున్నారు.పరిస్థితిని నియంత్రించేందుకు పోలీసులు, భద్రతా దళాలు ప్రయత్నించాయి. ఈ సందర్భంగా ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వాటర్ కెనాన్ ప్రయోగించడంతోపాటు లాఠీ చార్జ్ చేశారు. అయితే సివిల్ డ్రెస్లో ఉన్న పాట్నా జిల్లా డిప్యూటీ కలెక్టర్ (ఎస్డీఎం) శ్రీకాంత్ కుండ్లిక్ ఖండేకర్ను కూడా ఆందోళనకారుడిగా ఒక పోలీస్ పొరపాటుపడ్డాడు. ఆయనను కూడా లాఠీతో కొట్టాడు.మరోవైపు పక్కనే ఉన్న పోలీస్ అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించారు. ఎస్డీఎంపై లాఠీ చార్జ్ చేసిన పోలీస్ను పక్కకు తీసుకెళ్లారు. ఆయన ఎస్డీఎంగా చెప్పగా ఆ పోలీస్ క్షమాపణలు చెప్పాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## కన్నయ్యనాయుడికి చంద్రబాబు సత్కారం

**టీ మీడియా, ఆగస్టు 21, అమరావతి :** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్యనాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అందించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుంగభద్ర జలాశయ 19వ గేటు కొట్టుకపోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరగ పరిస్థితిని గాడిన పెట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీల నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు.ప్రాజెక్టులో నీరు ఉండగానే స్టాప్ లాక్ గేటు అమర్చి నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగకు టీజీఎస్ఆర్టీసీ రికార్డు

- వరుసగా మూడు రోజులు 100 శాతం ఆక్యుపెన్సీ




**టీ మీడియా,అగస్ట్ 21, హైద్రాబాద్ బ్యూరో :** రాఖీ పండుగ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ గత రికార్డులు అన్నింటినీ తిరగరాసిందని ఆ సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 18, 19, 20వ తేదీల్లో రికార్డుస్థాయిలో 1.74 కోట్ల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు సంస్థ చేరవేసిందని వెల్లడించారు. వరుసగా మూడు రోజులు సంస్థలో 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదైందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాఖీ ఒక్క రోజే 63 లక్షల మంది తమ బస్సుల్లో రాకపోకలు సాగించారని గుర్తు చేశారు. మూడు రోజుల్లో 1.07 కోట్ల కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు తిరిగాయని తెలిపారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి నాడు 21 డిపోలు 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో (ఓఆర్) నమోదవ్వగా.. ఈసారి 97 డిపోలు ఆ మైలురాయి దాటాయని పేర్కొన్నారు.రాఖీ ఆపరేషన్స్, మెరుగైన పనితీరుపై క్షేత్ర స్థాయి అధికారులతో టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం బుధవారం ప్రత్యేకంగా సమావేశమైంది. హైదరాబాద్ బస్ భవన్ నుంచి వర్చువల్గా జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా సంస్థలోని ప్రతి ఒక్కరూ అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని ప్రశంసించారు.అత్యధిక ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదు చేసిన మహబుబ్నగర్, నల్లగొండ, మెదక్, వరంగల్, కరీంనగర్ రీజియన్ల ఆర్ఎంలను సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, హుజూరాబాద్, దుబ్బాక, కల్వకుర్తి, ముషీరాబాద్, దేవరకొండ, తొర్రూర్, నార్కట్పల్లి, షాద్నగర్ డిపోలు అత్యధిక ఓఆర్ను నమోదు చేశాయని, ఆయా డీఎంలకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పనితనాన్ని యాజమాన్యం గుర్తిస్తుందని, రాఖీ పౌర్ణమి ఆపరేషన్స్లో మెరుగైన పనితీరును కనబరిచిన వారికి త్వరలోనే రివార్డులను అందజేస్తుందని సజ్జనార్ తెలిపారు. టీజీఎస్ఆర్టీసీని ఆదరిస్తూ.. వెన్నుదన్నుగా నిలుస్తోన్న ప్రయాణికులు అందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు

## రైతులకు రుణమాఫీ చేయాలి




**టీ మీడియా, ఆగస్టు 21, గోదావరిఖని ప్రతినిధి:** రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుడిమాండ్ చేశారు.గోదావరిఖని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులు ఏర్పాటుచేసిన సమావేశంలో చందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. ప్రస్తుతం నలుపై శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో గుణపాలు దింపిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు తెలంగాణ నియోజకవర్గ,మండల కేంద్రాలలో గురువారం నిర్వహించే ధర్నాలనునిర్వహిస్తున్నామని తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ నాయకత్వాన్ని నిలదీయాలని ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని రైతాంగానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అచ్చ వేణు, గాదం విజయ, ఆముల నారాయణ, కృష్ణవేణి,తిరుపతి,మొగిలి, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

# రైతుల ధర్నాలు మొదటి అడుగు మాత్రమే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టీ మీడియా,అగస్ట్ 21,హైద్రాబాద్ బ్యూరో :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్థసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీ కాదని.. రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ%ెూ% మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ



ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..? లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. రేపు అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలి. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

### ప్రజల దృష్టి మళ్లించేందుకు బజారు భాష..

పచ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారుజన్వాడ ఫామ్‌హౌజ్ వ్యవహారం నేపథ్యంలో తనకు ఫామ్‌హౌజ్ లేదని.. మిత్రుడి ఫామ్‌హౌజ్ లీజుకు తీసుకున్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే నేనే కూల్చేయిస్తా. కాంగ్రెస్ మంత్రుల ఫామ్‌హౌజ్‌లే ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయి. వీ6 వివేక్ ఫామ్‌హౌజ్ కూడా నీళ్లలోనే ఉంది. మంత్రుల ఫామ్‌హౌజ్‌ల నుంచే కూల్చివేతలు ప్రారంభిద్దామని కేటీఆర్ సూచించారు.



## కారేపల్లి మండల సమస్యలపై ఎంపీకి వినతి

**టీ మీడియా,ఆగస్టు21,కారేపల్లి:**
కారేపల్లి మండలంలోని సమస్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. కారేపల్లి మండలం ఓసీ ప్రభావిత గ్రామాలు అభివృద్ధికి కృషి చేయాలని, రహదారులకు నిధులు కేటాయించాలని కోరినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, భగవాన్‌దాస్, సూర్యకుమార్, గుగులోత్ వీరన్న తదితరులు ఉన్నారు.


## విరిగి పడిన కొండచరియలు

**టీ మీడియా ఆగస్టు 21 పెద్దదోర్నాల :**
దోర్నాల మండలం శ్రీశైలం వెళ్లే నల్లమల ఘాట్ రోడ్ లోని తుమ్మల బయలు గిరిజన గ్రామం వద్ద గత రాత్రి కురిసిన వర్షానికికొండ చరియలు విరిగిపడటంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది, శ్రీశైలం వెళ్లే భక్తులు అసౌకర్యానికి గురయ్యారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న బండరాళ్లను తొలగించి ట్రాఫిక్ ను పునరుద్దించరగలరు,



## పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా, ఆగస్టు 21 ,చిన్నంబావి:**
చిన్నంబావి మండలం పెద్దమార్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సందర్శించారు. మన ఊరు మన బడి కింద మంజూరు అయి మధ్యలో ఆగిపోయిన పనులను పరిశీలించారు. పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపిడిఓ రమణ రావు, ను ఆదేశించారు.పదవ తరగతి విద్యార్థులకు లెక్కలు ఇచ్చి పరిష్కరించాల్సిందిగా సూచించారు.తరగతి లో బాగా సమాధానాలు ఇచ్చిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు బహుకరించారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట డీఈవో గోవింద రాజులు, ఎంపీడీఓ రమణ రావు, తహసిల్దార్ ఎండి ఇక్బాల్, ఎంపిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- ఎస్. ఐ. వి మహేష్

**టీ మీడియా, ఆగస్టు 21, పెద్ద దోర్నాల:**
సబ్ ఇన్స్పెక్టర్ వి.మహేష్గురువారం బాధ్యత చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పేకాట .బెట్టింగులుతదితర అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..ఈవ్ టీజింగ్ ను ఉక్కు పాదంతో అణచివేస్తామని తేల్చి చెప్పారు..పెద్ద దోర్నాలపట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు..శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఎస్సై . వి.మహేష్ కోరారు.




## జన్వాడ భూములన్నీ కేటీఆర్‌వే..

- ఎవరినైనా సరే వదిలే ప్రసక్తే లేదు
- మహేశ్ కుమార్ గౌడ్

**టీ మీడియా,అగస్ట్ 21, హైద్రాబాద్ బ్యూరో :**
తన పేరుమీద ఎలాంటి ఫాంహౌస్ లేదని, తన మిత్రుడికి ఉన్న ఫాంహౌస్‌ను లీజుకు తీసుకున్నానని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..జన్వాడ భూములన్నీ కేటీఆర్‌వేనని, ఇందులో ఎలాంటి అనుమానమూ అవసరం లేదని తెలిపారు.కేటీఆర్‌కు పౌరుషం ఉంటే ఫాంహౌస్‌ని కూలగొట్టాలని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎఫ్టీఎల్‌లో ఉన్న ఎవరినైనా వదిలే ప్రసక్తే లేదని, సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. హైడ్రాకు మంచి పేరు వస్తుందని విగ్రహాల పేరుతో కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారని చెప్పారు.కేటీఆర్, హరీశ్ రావు దమ్ముగిసిందని, బీఆర్ఎస్ పార్టీ కూలిపోయే పరిస్థితిలో బీజేపీని పట్టుకొని వేలాడుతోందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. దురాక్రమణకు గురైన ప్రభుత్వ ఆస్తులని హైడ్రా కాపాడుతుందని స్పష్టం చేశారు. లక్ష చదరపు అడుగుల్లో ఫాంహౌస్ ఉందని, ఎవరైనా భూములను లీజుకు తీసుకుంటారని అన్నారు.కానీ, కేటీఆర్ మిత్రుడి ఫాంహౌస్‌ని లీజుకు తీసుకున్నానంటూ కొత్త డ్రామాకు తెర లేపారని చెప్పారు. అది కేటీఆర్ ఫాంహౌస్ అని పోలీసులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. అక్రమ కట్టడమని రేవంత్ రెడ్డి ఎన్జీటీకి వెళ్తే అరెస్ట్ చేశారని, జన్వాడ ఫాంహౌస్ భూములన్నీ కేటీఆర్ సతీమణి శైలిమ పేరు మీద ఉన్నాయని చెప్పారు.






## పంచాయతీ ఎన్నికలు

- ఓటరు -జాబితా తయారీకి షెడ్యూల్ ఖరారు

**టీ మీడియా,అగస్ట్ 21, హైదరాబాద్:**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపైప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురిస్తారు. ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈనెల 29న కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.

## బాధితులకు పట్టాలిప్పిస్తాం

**టీ మీడియా, ఆగస్టు 21, గోదావరిఖని ప్రతినిధి :**
గంగానగర్, ఎన్టిపిసి లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలతోపాటు, ఇంటి పట్టాలు ఇప్పిస్తామని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న నిర్ణయం లో సిపిఎం పార్టీ వేయించిన కొన్ని ఇండ్లు తీసివేయాల్సి వచ్చిందని, అందుకు సహకరించాలని సిపిఎం నాయకత్వాన్ని కోరడంతో వారు మంచి మనసుతో ఆలోచించి సహకరించినందుకు పార్టీ నాయకత్వానికి, పేదలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై గౌరవంతో, నమ్మకంతో, విశ్వాసంతో అభివృద్ధి కోసం ఎలా సహకరించారో,అదేవిధంగా నేను గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సెప్టెంబర్ మొదటి వారంలో ఇల్లు కోల్పోయిన వారికి మరొకచోట ఇంటి స్థలాలు ఇప్పిస్తామని, స్వయంగా ఎమ్మెల్యే స్థలాలను చదివి విచ్చేసి లేఅవుట్ లాగా చేసి ఇంటి స్థలాలు, పట్టాలు ఇస్తామని, రోడ్డు కరెంటు, మంచినీళ్లు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## 28 మంది చిన్నారులు మృతి

- వైద్య శాఖ మంత్రి రుషికేష్ పటేల్

**టీ మీడియా,ఆగస్టు21, గాంధీనగర్ :**
జులైలో మొదటి కేసు వెలుగుచూసినప్పటి నుండి ఇప్పటి వరకు 28 చిన్నారులు చండీపురా వైరస్‌తో మరణించినట్లు బుధవారం గుజరాత్ ప్రభుత్వం తెలిపింది. ఈ చిన్నారులంతా 14ఏళ్ల వయస్సులోపు వారేనని పేర్కొంది. రాష్ట్ర అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఉమేష్ మక్వానా అడిగిన సంక్షిప్త నోట్ ప్రశ్నకు వైద్య శాఖ మంత్రి రుషికేష్ పటేల్ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో మొత్తం 164 మెదడువాపు వ్యాధి కేసులు నమోదవగా, చండీపురా వైరస్ సహా ఇతర వ్యాధికారక క్రిములు కారణమవుతున్నాయి. వీరిలో 101 మంది చిన్నారులు మరణించారని తెలిపారు. మొత్తం 164 కేసులలో, 61 చండీపురా వైరస్ కేసులు అని అన్నారు.చండీపురా వైరస్ తీవ్రమైన జ్వరం వస్తుంది. ఫ్లూ లక్షణాలతో పాటు తీవ్రమైన మెదడువాపు వ్యాధి ఉంటుంది. ఈ వైరస్ దోమలు, పేలు, శాండ్ ఫ్లైస్ ( ఇసుక ఈగలు) ద్వారా వ్యాపిస్తోంది.చండీపురా వైరస్‌ను వ్యాప్తి చేసే శాండ్‌ఫ్లైస్ .. లోతట్టు ప్రాంతాల్లో ఉండే మట్టి నివాసాల పగుళ్లలో నివసించడం సర్వసాధారణమని అన్నారు. 14ఏళ్లలోపు 101 మంది చిన్నారులు తీవ్రమైన మెదడువాపు వ్యాధితో మరణించారని అన్నారు. వీరిలో 28 మంది చండీపురా వైరస్‌తో, 73 మంది ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా వచ్చే మెదడువాపు వ్యాధితో మరణించారని పటేల్ తెలిపారు. చికిత్స అనంతరం 63 మంది డిశ్చార్జ్ అయ్యారని, నలుగురు ఇప్పటికి వైద్యుల సంరక్షణలో ఉన్నారని అన్నారు. గత వారం రోజులుగా ఒక్క కొత్త కేసు కూడా రాలేదని, గడిచిన 12 రోజుల్లో ఒక్క మృతి కేసు కూడా నమోదు కాలేదని దీంతో పరిస్థితి నియంత్రణలోనే ఉందని అన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

## రీజినల్ రింగ్ రోడ్డు రోజువారీ పరిశీలన

రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించా రు.భూములిచ్చే రైతులకు న్యాయం చేస్తూ భూసేకరణ పూర్తి పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనుల్లో పురోగతిపై సంబంధిత కలెక్టర్లు ఇకపై రోజూవారిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించాలని సీఎం పేర్కొన్నారు.అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఔటర్ రింగ్ రోడ్డు , రీజినల్ రింగ్ రోడ్డు మధ్య అనుసంధానానికి అనువుగా రహదారుల ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే ప్రదేశాలను ముందుగానే గుర్తించి నిరంతరం సాఫీగా ప్రయాణాలు సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. భవిష్యత్తు అవసరాలే ప్రాతిపదికగా ఆర్,ఆర్,ఆర్ అలైన్‌మెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఈ రోడ్ల ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. ఆర్ఆర్ఆర్ కింద ఉత్తర భాగం సంగారెడ్డి %-% భువనగిరి %-% చౌటుప్పల్ మార్గంలో భూసేకరణ దాదాపుగా పూర్తి కాగా, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలోని (చౌటుప్పల్-ఆమన్‌గల్ -షాద్ నగర్ -సంగారెడ్డి (189.20 కి.మీ.)మార్గానికి సంబంధించి భూ సేకరణ,అలైన్‌మెంట్ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆ సూచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తయారు చేసి త్వరగా అందజేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని సీఎం చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త బంద్

### ఉత్తరాదిలో బంద్ ప్రభావం..

ఉత్తరాది రాష్ట్రాలపై భారత్ బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో నిరసనకారులు వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చి ఆందోళన నిర్వహిస్తోన్నారు. అలాగే, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బిహార్‌లోని జెహనాబాద్‌లో నిరసనకారులు భారీ సంఖ్యలో రోడ్లపైకి వచ్చి బైఠాయించారు. ఫలితంగా పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మాల సామాజిక వర్గం నేతలను నిలువరించడంలో పోలీసులు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.. దీంతో రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి నాయకులు, ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేయడానికి ట్రై చేశారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. ఇక, పోలీసులతో మాల సామాజిక వర్గం నేతలు వాగ్వివాదానికి దిగారు. ఈ బంద్‌కు భీమ్ సేన్ ఆర్మీ, జైభీమ్ సంఘాలు సంఘీభావాన్ని ప్రకటించాయి. దేశ రాజధాని ఢిల్లీలోనూ అంతంత మాత్రంగానే భారత్ బంద్ ప్రభావం కనిపిస్తుంది.

### తెలంగాణ, ఏపిలో నో బంద్ ..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు.. కొన్ని గ్రామాలలో నిరసలు కొనసాగాయి. బంద్ ఎక్కడ జరగలేదు.. అన్ని కార్యాలయాలు, విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగాయి..

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్

### నిలిచి పోయిన ఆర్టీసీ బస్సులు

**టీ మీడియా,ఆగస్ట్ 21, హైదరాబాద్ :**
మద్దతుగా రాష్ట్రంలో ఆందోళనలు మొదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్ల వద్ద మాల మహానాడు, ఎస్సీ వర్గీకరణవ్యతిరేక పోరాట సమితి నేతలు ఆందోళనలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా డిపోల ఎదుట బైఠాయించారు. ఎస్సీ వర్గీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని దళిత నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కాగా, ఎస్సీలలో ఉపవర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 మెజార్టీతో ఈ తీర్పు చెప్పింది. ధర్మాసనంలోని ఆరుగురు న్యాయమూర్తులు ఈ వర్గీకరణను సమర్థించగా, ఒకరు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. దీంతో ఎన్నో ఏండ్లుగా వర్గీరణ కోసం పోరాడుతున్న సమస్యకు పరిష్కారం చూపినట్లుయింది



(మొదటి పేజీ తరువాయి)

## నేరం చేయాలంటే...భయపడాల్సిందే

కెమెరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకుండా పోయాయని%ెూ%.వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని%ెూ%ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### నిధులు విడుదలకు సీఎం అంగీకారం

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను కక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ%ెూ%..పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారునేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని%ెూ%..రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించా గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్ ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు. రాష్ట్రంలో, గంజాయి డ్రగ్స్ అనే మాట వినిపించకూడదని అన్నారు. గంజాయి లేని రాష్ట్రం కోసం ఉత్పత్తి, సరఫరా, వాడకం మధ్య ఉన్న చైన్ తెంచడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు చేద్దామని%ెూ%ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని సీఎం అన్నారు. గంజాయి విషయంలో ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరముందని సీఎం అన్నారు. నేరాల విచారణ విషయంలో అసలత్వాన్ని, ఆలస్యాన్ని సహించేది లేదని%ెూ%నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు ఎందుకు వెళ్లడం లేదని సీఎం ప్రశ్నించారు. ఇకపై ఈ పరిస్థితి మారాలన్నారు. నేరం జరిగిన చోట వేగంగా పోలీసులు స్పందించకపోతే%ెూ%తానే స్వయంగా కొన్ని ఘటనలకు వెళ్లి విచారణను పర్యవేక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు.

సైబర్ క్రైం ను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని%ెూ%అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ పెట్టాలని సిఎం అన్నారు. ఇన్వెస్టిగేషన్ చార్జెస్ కింద కొంత మెత్తం విచారణ అధకారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారభించారని%ెూ%. ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సీఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఏపి పోలీసు అకాడమీ, ఏపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ సెంటర్, ఎపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నిధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం అదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సీఎం ఆదేశించారు. వాహనాల ఫిట్ నెస్ విషయంలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ విషయంలో వాహనదారులను వేధించినట్లు కాకుండా%ెూ%.ప్రజల రక్షణ కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అయ్యేవారిని వదిలిపెట్టవద్దని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా ఉండాలని సీఎం అధికారులకు దిశానిర్ధేశం చేశారు.

## పోలాండ్ చేరుకున్న ప్రధాని - తొలి భారతీయ నాయకుడు మోదీనే

**టీ మీడియా,అగస్ట్ 21,న్యూ ఢిల్లీ బ్యూరో :**
ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం రెండు రోజుల పోలాండ్ పర్యటనకు బయల్దేరి వెళ్లారు. కొద్దిసేపటిక్రితమే మోదీ పోలాండ్ చేరుకున్నారు. 45 ఏళ్లలో సెంట్రల్ యూరప్ దేశాన్ని సందర్శించిన తొలి భారతీయ నాయకుడు ప్రధాని మోదీనే కావడం విశేషం. భారత్, పోలాండ్ దేశాల దౌత్య సంబంధాలు 70ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పోలాండ్ కు చేరుకున్న మోదీకి రాజధాని వార్సాలో ఘన స్వాగతం పలికారు. కాగా, మోదీ పోలాండ్ పర్యటనక రావడంతో అక్కడి ప్రవాస భారతీయులు ఆనందం వ్యక్తం చేశారు. మోదీ బస చేయబోయే హెూటల్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. "మా ప్రధాని పోలాండ్‌కు రావడం మాకు సంతోషకరమైన విషయం. ఇది భారతదేశం-పోలాండ్ సంబంధాలను మెరుగుపరిచే ముఖ్యమైన పర్యటన. ఇది పోలాండ్ నుండి భారతదేశానికి పెట్టుబడులను తీసుకురావడానికి సహాయపడుతుంది" అని భారత సంతతి పౌరుడు రాజ్‌పాల్ సబ్నానీ చెప్పారు.



## పొరపాటున స్పీకర్ ఖాతా లో ఋణ మాఫీ జమ

-బ్యాంకు ద్వారా ప్రభుత్వానికి వాపస్


-జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

**టీ మీడియా,ఆగస్టు వికారాబాద్ :**జిల్లాలో రాష్ట శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతా నెంబర్ కు రైతు రుణమాఫీ పథకం క్రింద 1,50,863 రూపాయలు పొరపాటున జమ చేయబడినవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.డి సి సి బి బ్యాంకు, తాండూర్, వారి టెక్నికల్ సమస్య వలన ఈ అమౌంట్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి జమ అయినది. ఈ విషయంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందిస్తూ నా బ్యాంకు అకౌంట్ కు పొరపాటున వచ్చిన రూపాయలను తిరిగి అదే బ్యాంక్ ద్వారా ప్రభుత్వానికి వాపసు చేస్తునట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా సామాన్య రైతుల రైతు రుణమాఫీ ఎందుకు కాలేదని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.



## మాలీవుడ్‌లో...

# మదన కామరాజులు



కమిటీ వెల్లడించింది. పలువురు సాక్షులు తెలిపిన వివరాలను క్రోడీకరించి రూపొందించి ఎన్నో సంచలన అంశాలను ఈ నివేదికలో పొందుపర్చారు. ఈ కమిటీ నివేదికను నాలుగేళ్ల క్రితమే సమర్పించినా అది ఇంత వరకు వెలుగుచూడలేదు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న తర్వాత ఈ నివేదిక బయటకు వచ్చింది.పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం పోష్ చట్టం ఉన్నా అది సినిమా పరిశ్రమకు ఏ మాత్రం సాయపడేలా లేదని కమిటీ అభిప్రాయపడింది. మాలీవుడ్‌లోని కీలక వ్యక్తుల కారణంగా ఆ చట్టం నిరర్థకంగా నిలుస్తోందని జస్టిస్ హేమ కమిటీ తెలిపింది. 2017లో మలయాళ నటి భావనపై లైంగిక దాడి జరిగింది. కారులో ఆమెను తిప్పుతూ దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడని మలయాళ హీరో దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో అతన్ని అరెస్టు చేశారు. ఈ లైంగిక దాడి వ్యవహారంలో కేరళవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో విజయన్ సర్కారు జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సభ్యురాలిగా సీనియర్ నటి శారద, రిటైర్డ్ %×ూూ% అధికారి వల్సల కుమారి ఉన్నారు. అనేక అంశాలు ఈ కమిటీ పరిగణనలోకి తీసుకుంది. 295 పేజీల నివేదికలో కమిటీ సభ్యులు ఎవరికి వారు తమ అభిప్రాయలు వ్యక్తం చేశారు. సినిమా పరిశ్రమ బయటి నుంచి మాత్రమే వెలుగులతో కనిపిస్తుందని, లోపలి మాత్రం చీకటి, నల్లని మబ్బులు, సంక్షోభమేనని జస్టిస్ హేమ నివేదిక మొదటి లైన్లలోనే రాశారు.

### రాజకీయ దుమారంరేపిన నివేదిక

జస్టిస్ హేమ కమిటీ నివేదిక ఇప్పుడు వెలుగుచూడటంతో కేరళవ్యాప్తంగా అది సంచలనంగా మారింది. మహిళలను ఎందుకు వేరుగా చూడాలని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో కేవలం చట్టాలతో సమస్య పరిష్కారం కాదని, సామాజిక అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జస్టిస్ హేమ కమిషన్ నివేదికపై కేరళ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం రాజకీయంగానూ కలకలం సృష్టిస్తోంది. ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోకపోతే మరో తరం మహిళలు కూడా బాధలు పడాల్సి వస్తుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ప్రతిష్ఠలున్న మలయాళ చిత్రపరిశ్రమలో మహిళలకు అసురక్షిత వాతావరణం ఉండటంపై శశిథరూర్ ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ హేమ కమిషన్ నివేదికపై సమగ్ర విచారణ జరగాలని, దోషులు ఎంతటివారైనా కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.మలయాళ చిత్రపరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జస్టిస్ హేమ కమిషన్ నివేదిక అనేక విషయాలు బయటపెట్టింది. షఉటింగ్ సమయంలో మహిళలకు మరుగుదొడ్డి సదుపాయం కూడా అందుబాటులో ఉండదని కమిషన్ నివేదిక వెల్లడించింది. దుస్తులు మార్చుకునేందుకు సరైన గదులూ ఉండవని తెలిపింది. సినిమాల్లో అవకాశాల కోసం తమను కలిసే మహిళలను ప్రొడక్షన్ మేనేజర్లు లొంగదీసుకుంటున్నారని స్పష్టం చేసింది. పరిస్థితులను బట్టి సర్దుకుపోండి, కొన్ని విషయాల్లో రాజీపడండి, అలాగైతేనే మీకు సినిమాల్లో అవకాశం ఉంటుందని ఆంక్షలు పెట్టడం మలయాళ చిత్రపరిశ్రమలో సాధారణమైపోయిందని జస్టిస్ హేమ కమిషన్ తెలిపింది. సర్దుకుపోవడం, రాజీపడటం అన్నది మాలీవుడ్‌లో చాలా ప్రముఖ పదాలని నివేదిక పేర్కొంది. అవి ఎవరైతే అనుసరిస్తారో వారికి మాత్రమే సినిమాల్లో అవకాశాలు దక్కుతాయని తెలిపింది. అంగీకరించిన మహిళలకు కోడ్ నేమ్ పెడతారనే విషయం కూడా కమిషన్ విచారణలో వెలుగు చూసింది.

### స్టార్‌డమ్ పెరిగే కొద్దీ వేధింపులు ఎక్కువే..

షఉటింగ్ సమయంలో తమకు కేటాయించిన వసతి గృహాల్లో ఒంటరిగా ఉండాలంటే మహిళలు భయపడే పరిస్థితి ఉందని కూడా కమిటీ నివేదిక తెలిపింది. ఎప్పుడు ఎవరు తాగి వచ్చి తలుపుకొడతారో అనే భయంతో స్నేహితులను, బంధువులను మహిళలు వెంట తెచ్చుకునే పరిస్థితి ఉందని జస్టిస్ హేమ కమిషన్ నివేదిక ఆవేదన వ్యక్తం చేసింది. లైంగిక వేధింపులకు గురయ్యే హీరోయిన్లు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ముందుకురాని పరిస్థితి కూడా మాలీవుడ్‌లో ఉంది. తమతో పాటు కుటుంబసభ్యులు కూడా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందనే భయంతో చాలా మంది వెనకడుగు వేస్తున్నారు. వాస్తవానికి ఇండస్ట్రీలో నటీమణులకు స్టార్‌డమ్ పెరిగే కొద్ది వేధింపులు ఎక్కువ అవుతాయని జస్టిస్ హేమ కమిటీ ఆ నివేదికలో వెల్లడించింది.

పలుకుబడిన ఉన్న నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, ప్రొడక్షన్ కంట్రోలర్స్ లాంటి శక్తిమంతమైన వ్యక్తులు మాలీవుడ్‌ను పూర్తిగా తమ అధీనంలో ఉంచుకున్నారని కూడా నివేదిక తెలిపింది. ఫిర్యాదులు చేస్తే తమ పలుకుబడి ఉపయోగించి వారు తమకు సినిమాల్లో అవకాశం రాకుండా చేస్తారని చాలా మంది మహిళలు భయపడుతున్న పరిస్థితి ఉందని నివేదిక తేల్చి చెప్పింది. ఫిర్యాదు చేసిన వారిపై అప్రకటిత నిషేధం ఉంటుందని, వాళ్లకు ఇక వేరే సినిమాల్లోనూ అవకాశాలు రావని వెల్లడించింది. పెద్ద హీరరోయిన్లకు తప్ప మిగిలిన నటీనటులకు రెమ్యూనరేషన్‌కు సంబంధించి ఎలాంటి రాతపూర్వక ఒప్పందాలూ ఉండవు. దీని వల్ల మహిళలు, జూనియర్ ఆర్టిస్టులకు పూర్తిగా పారితోషికం అందదని కూడా జస్టిస్ హేమ కమిషన్ నివేదిక తేటతెల్లం చేసింది.

**నివేదికపై విమర్శలు..**

జస్టిస్ హేమ కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టే ముందు అందులో 63 పేజీలు తొలగించడం, మార్చడం వంటివి జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పేజీలు ఎందుకు తొలగించారన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో ఈ నివేదిక అసమగ్రమైందంటూ ప్రముఖ మలయాళ రచయిత సారా జోసఫ్ పెదవి విరిచారు. ఇండస్ట్రీలో అకృత్యాలు జరుగుతున్నట్లు వెల్లడించిన నివేదిక.. నిందితులు ఎవరి పేర్లనూ ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. మాలీవుడ్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఎవరు బాధ్యులన్న విషయంలో జస్టిస్ హేమా కమిషన్ స్పష్టత ఇవ్వలేకపోయిందన్నారు. ఇప్పటి వరకు అందరికీ తెలిసిన అంశాలనే ఆ నివేదికలో వెల్లడించారని అన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో డబ్బు, మద్యం, డ్రగ్స్, సెక్స్ ప్రభావం అందరికీ తెలిసిందే అన్నారు.

ఇండస్ట్రీలో మాఫియా ముఠాలు నడుపుతున్న నిందితులు పేర్లను చెప్పనది వారిపై కేరళా ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు చర్యలు తీసుకోలేవని అన్నారు.అటు సినీ నటి తనుశ్రీ దత్త కూడా జస్టిస్ హేమ కమిషన్ నివేదికతో ఒరిగేదేమీ లేదంటూ తేలిగ్గా కొట్టిపారేశారు. 2017లో జరిగిన వేధింపులకు సంబంధించి కమిషన్ ఏర్పాటు చేయగా.. ఏడేళ్ల తర్వాత నివేదికలోని అంశాలు బయటకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కమిటీలు, నివేదికలు తనకు అర్థంకావని.. అవన్నీ నిరుపయోగాలుగా ఎద్దేవా చేశారు. 2018 నాటి మీ టూ ఉద్యమంలో తనుశ్రీ దత్త కీలక పాత్ర పోషించడం తెలిసిందే. అప్పట్లో ఆమె బాలీవుడ్ నటుడు నానా పటేకర్ తనను లైంగిక వేధింపులకు గురిచేసినట్లు సంచలన ఆరోపణలు చేశారు

### క్యాస్టింగ్ కౌచ్‌పై ప్రత్యేక చట్టం

#### ముఖ్యమంత్రి పినరయి విజయన్



మలయాళ చిత్ర పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చిత్రసీమలో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని, ఆ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలను సూచించేందుకు ప్రభుత్వం 2019లో హేమ కమిటీని ఏర్పాటు చేసింది. మహిళలపై వేధింపులు, శ్రమ దోపిడి, అసభ్యంగా ప్రవర్తించడం లాంటివి సాధారణంగా మారా.యని, క్రిమినల్ గ్యాంగ్స్ కనుసన్నల్లో మలయాళ చిత్రపరిశ్రమ నడుస్తోందని కమిటీ ఆరోపించింది. సమస్య పరిష్కారానికి పటిష్ఠ చట్టం అవసరమని, ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. మహిళలపై వేధింపులను అడ్డుకునేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.





టీ - మీడియా (డిజిటల్)
8వ వార్షికోత్సవ స్పెషల్ ఆఫర్
2X5 సైడ్ యాడ్ వారంలో మూడు రోజులు/ వారంలో ఒక రోజు చొప్పనమూడు వారాలు దినపత్రికలో ప్రచురణకు కేవలం
రూ. 2,000/-లు మాత్రమే (1+2 స్కీమ్)
8 YEARS Anniversary Celebration
ప్రపంచంలో ఎక్కడ ఉన్నవారు అయిన చూసే అవకాశం
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook
పూర్తి వివరాలకు : 8919719365, 9182978241,7382990365

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :..................
ప్రస్థుత నివాసం :..................చదువు :..................
సెల్ నెంబర్ :..................

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook
టీ-మీడియా మరో ముందడుగు
తాజా సమాచారం తో
ప్రతీ రోజు మీ ముందుకు
బ్రేకింగ్ న్యూస్ ఎడిషన్